సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

మంగళవారం 25-3-2025

సంపుటి: 20 సంచిక: 307


పేజీలు: 8 వెల: రూ.1


# ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ

**❖కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు**

(సత్యంన్యూస్, అమరావతి)

ఏపీలోని నిరుద్యోగులకు శుభవార్త. ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. గడిచిన ఐదేళ్లలో ఒక వ్యక్తి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, వైకాపా ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని ఈ సందర్భంగా విమర్శించారు. గత పాలనతో విసిగి తమకు విస్తృత మద్దతు ఇచ్చారని, రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని, వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. జూన్‌లో పాఠశాలలు తెరిచేలోపు నియామకాలు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు.









• ఎడిటోరియల్

# మానసిక దౌర్బల్యం పెరిగిపోతోంది!

'పోటీ అనేది ఆటవిక న్యాయం, సహకారం అనేది నాగరిక న్యాయం' అని అంటారు పీటర్ క్రొపొట్కిన్. కానీ అనాగరికంలోనూ, ఆటవికంలోనూ పరస్పర సహకారాలున్నాయి. అసలు ప్రకృతి పరిణామంలోనూ ఘర్షణ, సహకారం కలగలసే ఉంటాయి. సహకారంతోనే అభివృద్ధి అంతా జరిగింది. ఘర్షణ వేరు, పోటీ వేరు. పోటీతో అసూయలు, కోపాలు, ద్వేషాలు, శతృత్వాలు పెరగటానికి అవకాశాలున్న వ్యవస్థ మనది. పోటీ అనేది సముజ్జీల నడుమ, సమాన స్థాయిల మధ్య ఉండటం, అదీ అభివృద్ధి కోసం ఆరాటంగా ఉండాలే తప్ప, క్రూరత్వానికీ, నిస్సహాయితకు దారి తీయకూడదు. అందులోనూ ఈ పోటీలోకి డబ్బు ప్రభావం పెరిగిన తర్వాత గెలవటం, ఓడటం వ్యాపారంగా మారిపోయింది. పోటీలో ఓడిననాడు, పోటీపడలేనినాడు, మనల్ని మనం నిందించుకోవడం, అసమర్థునిగా చిత్రించుకోవడం పెరిగి ఒత్తిడికి గురయ్యి భవిష్యత్తునే ఛిద్రం చేసుకుంటున్నాము. ముఖ్యంగా ఈ పోటీ విద్యారంగానికి పాకి, విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట ఒక భయంకర ఉచ్చులా బిగుసుకుంటోంది. పిల్లలు అనేకానేక కారణాల, ప్రమేయాల వల్ల భిన్నమైన స్థాయిలను కలిగి ఉంటారు. వేరు వేరు నైపుణ్యాలనూ, సృజనాత్మకతలను, దృష్టికోణాలను కలిగి ఉంటారు. కానీ నేడు మన విద్యా వ్యవస్థ ఒకే రకమైన మూస తరహా యాంత్రిక విజ్ఞానాన్ని అందించే కేంద్రంగా మారింది. ఇందులో పోటీపడి ఓడినవాడు, ఎందుకూ పనికిరాడనే భావాన్ని కలిగించడమూ ఈ విద్యావ్యవస్థ అందించిన ఆలోచనే. అందుకనే అనేకమంది ఐఐటీలు చదువుతున్న విద్యార్థులు, ఒత్తిడి భరించలేక తమను తామే హత్య చేసుకుంటున్నారు. లేదంటే హత్యలు చేసేవాళ్ళుగా మారిపోతున్నారు. కాకినాడలో జరిగిన సంఘటన చూస్తే, ఈ విద్యావ్యవస్థ ఎంతటి క్రూరత్వాన్ని ఇంజెక్ట్ చేస్తున్నదో బోధపడుతుంది. ఆ సంఘటన తలుచుకుంటేనే గుండెలన్నీ అవిసిపోతున్నాయి. ఒకటో తరగతి, యూకేజీ చదువుతున్న ఇద్దరు పిల్లల్ని చేతులు, కాళ్లూ తాళ్లతో కట్టేసి, నీటి బకెట్‌లో తలలు ముంచి స్వయాన తండ్రే తన పిల్లల్ని దారుణంగా చంపేసాడు. తన పిల్లలు ఇతరులతో పోటీపడలేకపోతున్నారని, ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నందుకు చంపేస్తున్నాననీ మరీ సూసైడ్ నోట్ రాసి చంపేశాడు. తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి చదువుకున్నవాడే, ఓఎన్‌జీసీలో ఉద్యోగం. మరి చదువు ఏమిచ్చింది ఇతనికి? ఎదురీది బతకటమెలాగో నేర్పాలి కదా చదువు! ముక్కు పచ్చలారని పిల్లల్ని చంపడమేమిటి? ఎంత క్రూరత్వం నిండుతోంది మనుషుల్లో! అంత చిన్న పిల్లలు ఎవరితో పోటీపడాలి! ఎల్‌కేజీ నుండే ఐఐటీ కోచింగ్‌లకు అవకాశమిస్తున్న బడులూ, అందుకోసం మరీ పిల్లల్ని పంపుతున్న తల్లిదండ్రుల్ని మనం చూస్తూనే ఉన్నాం. ఈ రకమైన విధానం ఎందుకు పురుడుపోసుకుంది? విద్య, లాభనష్టాల వాణిజ్యమయ్యాక అందే ఆలోచనదే. డాలర్ కరెన్సీలు పోగుపడేసే మరలుగా మారిపోవడం తప్ప, మనుషులు మానవీయంగా వ్యవహరించడం ఆవిరైపోతూనే ఉంది. పిల్లల, వారి వారి మానసిక స్థితులను బట్టి, అభిరుచులనుబట్టి ఎలాంటి శిక్షణలిప్పించాలన్న ఆలోచనలే లేని అశాస్త్రీయ విద్యావ్యవస్థ మనది. పిల్లలు ఇలానే ఎదగాలన్న మూసధోరణి మనందరిలోనూ వేళ్లూనుకొని ఉంటోంది. సమాజ మానసిక స్థితీ అనారోగ్యమైపోయింది. మొన్నీమధ్య హైద్రాబాద్‌లో అప్పులయ్యాయని చదువుకున్న అధ్యాపకుడే, తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి, తానూ, తన భార్య ఆత్మహత్య చేసుకున్నారు. ఇలాంటి బలహీన మానసిక స్థితిలోకి నేటితరం ఎక్కువగా వెళ్లటం ఆందోళన కలిగించే విషయం. పిల్లలను, భార్యను చంపే అధికారం ఎవరిచ్చారు వీళ్లకి? ఈ చదువులు ఎంత అపసవ్య జ్ఞానాన్ని అందిస్తున్నాయి! మానసిక దౌర్భల్యం పెరిగిపోతున్నది. చిన్న చిన్న విషయాలకే ప్రాణాలు తీయటమో, ప్రాణాలు తీసుకోవటమో చేస్తున్నారు. ఇవన్నీ సామాజిక రుగ్మతలో భాగంగా జరుగుతున్నాయి. నేటితరం మెదళ్లపై వచ్చిపడుతున్న సమాచారమూ, విషయమూ, దృశ్యమూ అన్నీ వ్యాపారాత్మక వ్యర్థ కాలుష్యాలతో నిండిపోతున్నది. అదే తిరిగి ప్రతిఫలిస్తున్నది. ఇటీవల ఒక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను కొట్టలేక, తిట్టలేక, చదువు, క్రమశిక్షణ నేర్పలేకపోతున్నామని బాధపడుతూ విద్యార్థులనే క్షమాపణ కోరుతూ సాష్టాంగ నమస్కారం చేశాడు. అంటే, విద్యార్థులను దండించే, తిట్టే అధికారం లేకుండా పోయిందని, అది లేకపోతే అధ్యయనం సాగదని బాధపడటంలో ఎంత అవగాహనా రాహిత్యం ఉందో అర్థమవుతుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇలాంటి అశాస్త్రీయ ఆలోచనలతో విపరీత చర్యలకు పూనుకుంటున్నారు. ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, స్వేచ్ఛగా పిల్లలు అభ్యసనం కొనసాగించగలిగితేనే నిజమైన మనుషులుగా, మానవీయతతో ఎదుగుతారు. ప్రేమైక సమాజానికి వారసులవుతారు. పోటీలో పడి కొట్టుకుపోతే బతుకునే కోల్పోతారు. తల్లిదండ్రులూ ఆలోచన చేయండి!





శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ అనే వాట్సప్ గ్రూపు ఆధ్వర్యంలో పట్టణంలోని అరసవల్లి రోడ్‌లో ఆదిత్యనగర్ కాలనీలో నివశిస్తూ ఇటీవల ప్రమాదానికి గురైన కల్లేపల్లి రమేష్‌కి ఆర్థిక సహాయం అందజేశారు. ఈమేరకు మంగళవారం ఆయన ఇంటికి గ్రూప్ సభ్యులైన త్యాడ ప్రసాద్, బలివాడ సత్యారావు, సంజుక్త పట్నాయక్, ఏ.ఆర్.కె రావు, బగ్గాం జోగారావు, ఏవీ జగన్మోహనరావులు వెళ్లి రూ.38,616లు అందజేశారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం


# నూతన కార్యవర్గానికి సత్కారం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

విశాఖపట్నం శిష్ట కరణం సాధికార సమితి ఆధ్వర్యంలో గాజువాక లయన్స్‌క్లబ్‌లో జరిగిన శిష్టకరణ సాధికార సమితి ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర శిష్టకరణం నూతన కార్యవర్గంనకు ఘన సన్మానం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర నూతన శిష్ట కరణం అధ్యక్షులు అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా), ప్రధాన కార్యదర్శి మానాపురం గౌరీశంకర్, కోశాధికారి బెహరా రాధ, ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు, నాగుమంత్రి వేంకటేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథి డబ్బీరు వెంకటరావు మాట్లాడుతూ మంచి సేవలు అందించే వారికి గుర్తింపు ఉంటుందని కొనియాడారు. రాజా మాట్లాడుతూ శిష్ట కరణాలు ఎక్కడ కష్టాలలో ఉన్న ప్రభుత్వం తరుపున నావంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని కొనియాడారు. కార్యక్రమంలో బాసంగి తిరుపతిరావు, ప్రతాపరావు శ్రీనువాసరావు, కరకవలస గౌరీప్రసాద్, దదిరావు వరప్రసాద్, చక్రదర మహంతి కవిత, మణిపాత్రుని సత్యనారాయణ, ముంగండ సుబ్రమణ్యం కరకవలస ప్రసాద్, డొంకాడ ప్రసాద్, డొంకాడ త్రినాథ్, బెహరా కైలాస్, బెహరా విజయ, మంత్రి జగదీష్ ప్రసాద్, వంతరాం శ్రీనువాసరావు, గర్భాం రామచంద్రరావు, బలివాడ విజయలక్ష్మి, నాగుమంత్రి వంశీ, మంత్రి రవికుమార్, కుప్పిలి నర్సింహమూర్తి, మంత్రి వెంకటరావు, చక్రదరమహంతి సతీష్, మానాపురం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్రోకు కాకినాడ శ్రీ ఆదిత్య విద్యార్థుల ఎంపిక



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్థానిక ఆర్ట్స్ కాలేజ్ రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల కో-ఎడ్యుకేషన్ క్యాంపస్‌లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ "విప్రో టెక్నాలజీస్" క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కో-ఎడ్ విద్యార్థులు 106 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విప్రో వంటి ప్రముఖ ఐటీ సంస్థలో ఒకేసారి 106మంది తమ విద్యార్థులు ఎంపికవడం అభినందనీయమని తెలిపారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికైనవారికి 2.5లక్షల వార్షిక వేతనం లభిస్తుందన్నారు. అనంతరం ఆదిత్య డిగ్రీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుండే క్యాంపస్ ఇంటర్వ్యూలకు తగిన శిక్షణ అందిస్తున్నామన్నారు. తద్వారా వారు వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపిక కాగలుగుతున్నారని తెలిపారు. అనంతరం సెక్రటరీ డాక్టర్ ఎన్ సుగుణారెడ్డి మాట్లాడుతూ తమ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కోడింగ్, సాఫ్ట్‌స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. తమ కళాశాలల్లో డిగ్రీతో పాటు ఉద్యోగం సాధించే దిశగా ముందుకు సాగిపోతున్నామని తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జీజీవీ సుబ్రహ్మణ్యం, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఆర్.రాజు ఎంపికైన విద్యార్థులకు అభినందించారు.

# బీజేపీ తూర్పుమండల సమావేశం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)


భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం తూర్పు మండల సమావేశం మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కనుగుల లలితకుమారి అధ్యక్షతన జరిగింది. మండలంలోని సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తల సమక్షంలో నూతన మండల కమిటీ ఏర్పాటు గురించి చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరావు తదితరులు మాట్లాడుతూ కమిటీ ఏర్పాటులో పరిగణనలోకి తీసుకొనే పలు అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో వీరితోపాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకరరావు, కద్దాల శ్యామ సుందర రావు, డాక్టర్ పైడి సింధూర, మళ్లపురెడ్డి మనోజ్ కుమార్, కలగదండు అప్పలసూరి, సాధు సీతమ్మ, బలివాడ విజయ సారధి, బలివాడ వెంకట జాహ్నవి, అగతమూడి కిశోర్, ఆరంగి సతీష్ కుమార్, దుండంగి శేషగిరి, గోవింద రాజులు, జామి కృష్ణారావు, పొదిలాపు సూర్యనారాయణలు పాల్గొన్నారు

## ఆదిత్య బిర్లా స్కాలర్‌కు పద్మావతి విద్యార్థిని ఎంపిక

(సత్యంన్యూస్, నరసన్నపేట)



స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థిని నాజ్ పర్వీన్ ఆదిత్య బిర్లా క్యాపిటల్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యిందని కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ స్కాలర్ ద్వారా రూ.54 వేలు విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు. ఇంటర్ మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా ఈ స్కాలర్ కు ఎంపిక చేసినట్టు తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లి సూరిబాబు, అకాడమిక్ ఇంచార్జీ శ్రీనివాసరావు విద్యార్థిని అభినందించారు.



తెలుగు సినిమా కమర్షియల్‌గా ముందుకు సాగుతున్నప్పుడు కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌ని దృష్టిలో పెట్టుకుని కళాత్మక విలువలతోనూ తెలుగుతనంతోనూ చక్కని సినిమాలను సినీ ప్రపంచంలో అన్ని జానర్లలో తీసి చూపించిన ఏకైక దర్శకుడు మన తెలుగువాడు సింగీతం శ్రీనివాసరావు గారు. అసలు ఆయన ప్రతిభను తెలుగు సినిమా ఎప్పుడైనా ప్రస్తావిస్తుందా? ప్రస్తుత తరానికి సింగీతం గారి ప్రతిభను అందించే ప్రయత్నం తెలుగు సినీ ప్రపంచం ఎందుకు చేయాలనుకోవట్లేదు. మనకు జంతువులు ఎందుకు నచ్చుతున్నాయి? కేవలం ఒకే రకమైన సినిమాలకే పరిమితం అయిపోయే దర్శకులు, ఇతర సినిమాలను అవహేళన చేయడం తప్ప వాటిలోని గొప్పతనాన్ని, సామాజికతను గుర్తించడానికి వారికి అహం అడ్డు వస్తుండగా, మేం మొనార్కలం..అంటూ ప్రజల మెదళ్ళను కుంచింపజేయ డానికి తమకు అనుకూలంగా మరల్చుకోవడానికి హిప్నాటైజ్ ప్రక్రియ ను ప్రేక్షకులపై ప్రయోగించే ఈ సూడో సినీ దిగ్గజాల నడుమ ఇప్పుడు మనం మరోసారి సింగీతం శ్రీనివాసరావుగారి సినిమా లను ఒకొక్క టిగా విశ్లేషించుకోవడం ఎంతో అవసరర్.

– పి.జ్యోతి..



# అన్ని జానర్లు టచ్ చేసిన ఏకైక తెలుగు దర్శకుడు.. సింగీతం!

ఈ మధ్య తెలుగు సినిమాలను నిర్మిస్తున్న వాళ్లలో పెడ సరం పాళ్లు ఎక్కువవడం గమనిస్తున్నాను. సినిమా రంగం పవర్ పాలిటిక్స్ మధ్య ఇరుక్కుని ఉంది. పెద్ద సినిమాలు, పాన్‌ఇండియా సినిమాలు అడ్డమైన చెత్తనూ తెలుగు ప్రేక్షకులపై రుద్ది ఇదేంటి అని ప్రశ్నించిన వారిని "అహా సినిమాకు సామాజిక ప్రయోజనం ఉండాలా అంటే నీతులు చెప్పాలా అంటూ అవహేళనను ఆయుధంగా తీసుకుని సెక్స్‌ను ఎంటర్‌టైన్‌మెంట్‌గా నిర్ణయించే మేధావి సినీ కళాకారులు ఘాటుగా జవాబు చెబుతూ తెలుగు సినీరాజ్యాన్ని ఏలుతున్నారు. ఏ రాజైనా ఏలేది కొన్నాళ్ళే కదా... చరిత్రలో ఎన్ని రాజ్యాలు కూలలేదు. ఎందరు మట్టిలో కలిసిపోలేదు. ఈ ప్రస్తుత సినీ కళాకారులకు సినిమా అంటే క్రాఫ్ట్ మాత్రమే. ది ఫర్ఫెక్ట్ క్రైం లా, పర్ఫెక్ట్ సినిమా తీయాలని ప్రయత్నిస్తూ తమ టాలెంట్‌ను రెచ్చిపోయి ప్రకటించేస్తున్నారు. ఆధిపత్య భావజాలమే తెలుగు సినీరంగంలో హీరోలను దర్శకులను ముందుకు నడిపిస్తుంది. సినిమాల క్వాలిటీని నిర్ణయిస్తుంది. ఈ మాఫియాకు బోల్డంత టాలెంట్ ఉంది. చార్లెస్ శోభరాజ్ లెవల్లో వారి మెదడు పని చేస్తుంది. టెక్నికల్‌గా సినిమాపై ఎంతో అవగాహన ఉంది. కాని సినిమా నిర్మాణంలో కారెక్టర్ మాత్రం అవసరం అన్నది వీరు ఒప్పుకోరు. ఈ మధ్య వచ్చిన ఓ జంతువు సినిమా బోల్డు డబ్బులు వసూలు చేసిందిగా. దాన్ని ఏ జంతువుకయినా పొరపాటున చూపిస్తే అది కూడా అవమానంతో తమ జాతి పేరు మార్చుకుంటుంది. ఆ సినిమాను కొందరు ప్రశ్నిస్తే వారిపై ఆ సదరు దర్శకుడు మాటల తూటాల వర్షం కురిపించేసాడు. బలవంతులు దుర్భల జాతిని అంటున్న శ్రీశ్రీని ప్రతి జవాబులో మరోసారి గుర్తుకు తీసుకొచ్చాడు. అంటే వారెలాంటి చెత్త తీసినా ఇదేంటి అని ప్రశ్నించిన వారిపై బల ప్రదర్శన అన్నమాట. ఆ మాటల దాడిలో గొప్ప సైకాలజీ స్టడీ ఉంది. పైగా ప్రేక్షక మారాజులు ఆ సినిమాకు కోట్ల రూపాయల వర్షం కురిపించారు. మరి సక్సెస్ అంటే డబ్బు తోనే కదా ముడిపడి ఉంది.

స్వతహాగా అధ్యాపక వృత్తిలో ఉన్న నాలాంటి వాళ్లు ఈ సమస్య మూలంలోకి వెళ్లి ఆలోచిస్తే ప్రస్తుత తరానికి అసలు నిజమైన సినిమా ఎంటర్‌టైన్‌మెంట్ గురించి

ఈ ప్రపంచం దారి తప్పిన మేధావుల వల్లే నష్టపోతుంది. నాశనం అవుతుంది, దానికి సినీరంగం కూడా విక్టిమే. సినిమా నీతులు చెప్పదు. నచ్చితే చూడండి లేదంటే మానండి అనడం ఈ తరహా వారికి అలవాటు. ఇప్పటి తరం కూడా మాకు నీతులు వద్దు ఎంటర్‌టైన్‌మెంట్ ఆన్‌స్క్రీన్ కావాలి అంటున్నారు. సిని మా అనేది వినోదం గురించి కాబట్టి మాట్లాడుకుందాం పర్వాలేదు. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఎప్పుడూ పెద్ద పీట వేసింది. తెలుగు నేల సినిమాను ఎంటర్‌టైన్‌మెంట్ మీడియాగా ఉపయోగించుకున్నంతగా మరే భాషలోనూ జరగలేదు. అది తెలియని హాఫ్ నాలెడ్జ్ పర్సన్స్ టెక్నాలజీని లిటరసీ ఇన్ ఆర్ట్ అనుకుంటూ అడ్డమైన చెత్త అందంగా తీస్తూ, పైగా ఇదేంటి అని ప్రశ్నించే వారిపై దాడి చేసి పైశాచికానందం పొందుతూ ఉంటే సినిమాను అందులోనూ తెలుగు సినిమాను ప్రేమించే వారు మౌనంగా ఊరుకోవలసి వస్తుంది. కాని ఈ మౌనం వారి విజయం ఎంత మాత్రమూ కాదు. భార్యను సభలో నగ్నంగా నిలిపిన దుర్యోధనుడని అంతం చేయడానికి కృష్ణుడంతటి వాడు తోడు ఉండగా కూడా పద్నాలుగేళ్ళు మౌనంగా ఉండిపోయిన పాండవులు చేతగాని వాళ్లా. కాదు కేవలం తమ సమయం కోసం వేచి చూస్తూ ఉన్నారంతే. చాలామంది సినీ ప్రేమికులదీ అదే పరిస్థితి.


ఎంత తెలుసున్న ఆలోచన వచ్చింది. ఏం తెలుసు వీరికి? పాత సినిమాలు రోత, ఎనభైలలో వచ్చినవి చాధస్తాలు, భావజాలపు సినిమాలు హెవీ లోడెడ్ డ్రామాలు, పౌరాణికాలు ముసలి వాళ్లవి, జానపదాలు పల్లెటూరి సినిమాలు, వీళ్ళకు చిరంజీవి తరం తరువాత తప్ప అంతకు ముందు సినిమా తెలియదు. ఎందుకంటే వాటి గురించి ఎవరూ చెప్పరు. చాలా సందర్భాలలో కావాలనే గొప్ప సినిమాలను ప్రస్తావించరు. సెకెండ్ హాండర్స్ అందరూ ఆలోచించే సత్తా ఉన్నవారిని అణగదొక్కడం పైనే దృష్టి పెడతారు. అంతెందుకు, " నువ్వు కుక్కను చంపాలనుకుంటే ముందు దానిని పిచ్చిదానిగా నిరూపించు" అనే సూక్తిని తెలుగు సినిమా మాఫియా ముఠాలు పక్కాగా తగ్గేదేలే అంటూ ఆచరిస్తూ పోతున్నారు. ఆలోచించే ప్రేక్షకులు ఎంత తక్కువగా ఉంటే వారిని గొర్రెలను చేసి ఆడించవచ్చు. అందుకే నేషనల్ అవార్డుల స్థాయిలో కూడా దిగజారిన తెలుగు సినిమానే ఎంటర్‌టైన్ మెంట్ పేరుతో అలరారుతుంది. కాబట్టి వినోదం గురించి మాట్లాడుకుందాం. దర్శకుడు అనేవాడు ఏ ప్రాతిపదికన సినిమా తీస్తున్నాడు?, ఎంత మంది దర్శకులు అన్ని జానర్లను తీసేందుకు ప్రయత్నిస్తున్నారు.? తెలుగులో అలాంటి సత్తా ఉన్న దర్శకులు ఉన్నారా... అని.. విశ్వనాథ్ ఒకటైపు సినిమా తీస్తే, బాపు మరో టైపు సినిమాలు తీశారు. కమలాకర కామేశ్వరరావు, బి.విఠలాచార్య నుండి ఆదుర్తి సుబ్బారావు, రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావు, మాదాల రంగారావు, టి.కృష్ణ గారి వరకు సినిమా దర్శకత్వంలో ప్రతివారికీ ప్రత్యేక శైలి ఉంది. బీ.ఎన్. రెడ్డి గారు ఆ రోజుల్లోసినిమా రంగంలో రకరకాల ప్రయోగాలను ఎంటర్‌టైన్‌మెంట్ బేస్డ్‌గానే తీసారు. మాయాబజార్ వంటి ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా పాపం ఇప్పటి టెక్నికల్ దర్శకులకు ఎంటర్‌టైన్‌మెంట్ గురించి మాట్లాడేటప్పుడు గుర్తుకు రాదు. వచ్చినా అదో పాత చింతకాయ పచ్చడి. భారతీయ సినీచరిత్రలో దర్శకత్వానికి ఓ స్థాయి తెచ్చిన బీ.ఎన్.రెడ్డిని ఇప్పటి దర్శకులు తలవనే తలవరు.


తెలుగు సినిమా కమర్షియల్‌గా ముందుకు సాగుతున్నప్పుడు కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌ని దృష్టిలో పెట్టుకుని కళాత్మక విలువలతోనూ తెలుగుతనంతోనూ చక్కని సినిమాలను సినీ ప్రపంచంలో అన్ని జానర్లలో తీసి చూపించిన ఏకైక దర్శకుడు మన తెలుగువాడు సింగీతం శ్రీనివాసరావు గారు. అసలు ఆయన ప్రతిభను తెలుగు సినిమా ఎప్పుడైనా ప్రస్తావిస్తుందా? ప్రస్తుత తరానికి సింగీతం గారి ప్రతిభను అందించే ప్రయత్నం తెలుగు సినీ ప్రపంచం ఎందుకు చేయాలనుకోవట్లేదు. మనకు జంతువులు ఎందుకు నచ్చుతున్నాయి? కేవలం ఒకే రకమైన సినిమాలకే పరిమితం అయిపోయే దర్శకులు, ఇతర సినిమాలను అవహేళన చేయడం తప్ప వాటిలోని గొప్పతనాన్ని, సామాజికతను గుర్తించడానికి వారికి అహం అడ్డు వస్తుండగా, మేం మొనార్కలం..అంటూ ప్రజల మెదళ్ళను కుంచింపజేయడానికి తమకు అనుకూలంగా మరల్చుకోవడానికి హిప్నాటైజ్ ప్రక్రియను ప్రేక్షకులపై ప్రయోగించే ఈ సూడో సినీ దిగ్గజాల నడుమ ఇప్పుడు మనం మరోసారి సింగీతం శ్రీనివాసరావుగారి సినిమాలను ఒకొక్కటిగా విశ్లేషించుకోవడం ఎంతో అవసరం.

సినిమాను ఎంతో ఇష్టపడే నేను, ప్రస్తుతం తెలుగు సినిమాలోని అహంకారపు అధిపత్యపు అధికారాన్ని గమనిస్తూ అది ఎంటర్‌టైన్‌మెంట్ అని గొంతు చించుకుని తమ పర్వర్షన్లను జస్టిఫై చేసుకునే వారిని భరించే తెలుగు ప్రేక్షకుల మధ్య సింగీతం శ్రీనివాసరావుగారి సినిమాలను ఒకొక్కటిగా పరిచయం చేయాలనుకుంటున్నాను. నా ఎఫ్.బీ టైంలైన్‌ను ఇలాంటి ప్రయోగాల కోసం వెతికే సినీ ప్రేమికుల కోసం సింగితం సినిమాలపై వ్యాసాలు ఒకొక్కటిగా వస్తూ ఉంటాయి.

# ఆ సస్పెన్షన్లు చెల్లవు

-ప్రచార కక్కుర్తితో ముందూవెనుకా చూడని డీఈవో
-ఉత్తర్వుల్లో పేర్కొన్న సెక్షన్లు వర్తించవు
-కోర్టుకు వెళ్తే కేసు కొట్టేయడం ఖాయమంటున్న న్యాయవాదులు





PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER : SRIKAKULAM
Present: Dr. S.Tirumala Chaitanya, M.Sc.,M.A.,M.Sc.,M.A.,M.Ed.,M.Phil,B.L.,PGDCA,PGDHR,Ph.D.,
Rc.No. 315874/E1(Ser II)/2024-11 Dated: 21.03.2025.

Sub:- SSC Public Examinations, March 2025 – Malpractice cases booked at AP Model School, Kuppili "B" Center No. 41055 - Suspension of A.Sriramulu Naidu, SA(Tel), ZPHS, Kesavarayunipalem & Invigilator for SSC PE March 2025 at AP Model School, Kuppili "A" Center No. 41054 - & "B" Center No. 41055 who failed in discharging duties properly as Invigilator thereby caused malpractice during English Subject Examination of SSC PE March 2025 on 21.03.2025 at AP Model School, Kuppili "A" Center No. 41054 - & "B" Center No. 41055 - Orders – Issued.

Read :-
1. Act 25/1997
2. LrRc.No.GE-Exam0SSC(INST)6/2025-DGE, Dt. 27.01.2025 of the DGE, A.P., Vijayawada
3. Note Orders, Dt.17.2.2025 of the District Collector, Srikakulam.
4. This Office Proc.Rc.No.315874 /E1/2024, Dt:19.02.2025 of the DEO, Srikakulam (Appointment of CS & DO's)
5. This Office Proc.Rc.No.315874 /E1/2024, Dt:19.02.2025 of the DEO, Srikakulam (Appointment of Car Custodian cum Sitting Squad)
6. Instructions of the Director of Govt Examination, AP, Amaravathi
7. Instructions of the District Collector, Srikakulam
8. Flying Squad report dated:21.03.2025

***

ORDER:

Whereas, as per the report of the flying squad for SSC Public Examinations, March 2025, Sri Sriramulu Naidu, SA(Tel), ZPHS, Kesavarayunipalem and Invigilator for SSC PE March 2025 at AP Model School, Kuppili "A" Center No. 41054 - & "B" Center No. 41055, failed in discharging duties ... as Invigilator thereby caused malpractice during English Subject Examination of SSC PE ... 2025 on 21.03.2025 at AP Model School, Kuppili "A" Center No. 41054 - & "B" Center No. ...

... whereas, the undersigned (appointing authority) after careful consideration of the available material ... the instructions of the Director of Govt. Examinations, AP Amaravati having a due regard to the ... of the case is satisfied that it is necessary to place Sri A.Sriramulu Naidu, SA(Tel), ZPHS, ...ipalem under suspension.

...herefore, in exercise of the powers conferred by Rule 8(2)(a) of A.P.C.S(CCA) Rules 1991, the ... (Appointing authority) here by placed Sri A.Sriramulu Naidu, SA(Tel), ZPHS, ...palem, Srikakulam District under suspension with immediate effect and he shall continue to be ... until finalization of the Departmental proceedings in the matter.

...er ordered that, the Headquarters of the delinquent Teacher is ZPHS Kesavarayunipalem during ... suspension this order remain in force, Sri A.Sriramulu Naidu, SA(Tel), ZPHS, Kesavarayunipalem, Srikakulam District shall not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

The Headmaster, ZPHS Kesavarayunipalem is requested to draw the subsistence allowances in respect of the said public servant as per rules in vogue.

The Deputy Educational Officer, Srikakulam is requested to make alternate arrangements on work adjustment basis immediately.

District Educational Officer,
Srikakulam

To
Sri A.Sriramulu Naidu, SA(Tel), ZPHS, Kesavarayunipalem through the HM Concerned
Copy to the DyEO Srikakulam for information and necessary action

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

తప్పులు చేయనే కూడదు. ఒకవేళ ఖర్మ కాలి చేయాల్సి వస్తే తప్పునకు దొరక్కుండా పక్కాగా ఉండాలి. పాపం సూపర్ డీఈవో సార్.. తిరుమల చైతన్యగారికి అది సాధ్యం కాలేదో.. ఆయన సూపర్ బుర్రకు అది తట్టలేదో గానీ.. మాల్‌ప్రాక్టీసింగ్ ఆరోపణలతో పలువురు టీచర్లు, ప్రధానోపాధ్యాయులకు అత్యుత్సాహంతో సస్పెన్షన్ ఆర్డర్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఎందుకంటే ఆయనగారు ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్లు తప్పుల తడకలుగా ఉన్నాయని, సస్పెన్షన్లకు పేర్కొన్న సర్వీస్ రూల్స్, సెక్షన్లు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు వర్తించవని, సస్పెన్షన్ ఉత్తర్వులు చెల్లవు. ఇంతకు ఏం జరిగిందంటే..

ఇటీవల ఎచ్చెర్ల మండలంలోని కుప్పిలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అక్కడి మోడల్ పాఠశాల పరీక్ష కేంద్రాలను ఇతర అధికారులతో కలిసి తనిఖీకి వెళ్లిన తిరుమల చైతన్య ఒక ఐదుగురు విద్యార్థులు కాపీలు కొడుతున్నట్లు పట్టుకున్నారు. ఇందులో 14 మంది టీచర్లను సస్పెండ్ చేసి, వారిలో ఆరుగురు టీచర్లపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఉపాధ్యాయులు అందుకున్న సస్పెన్షన్ ఆర్డర్లు పరిశీలిస్తే.. సస్పెన్షన్‌కు పేర్కొన్న రూల్స్, సెక్షన్లు సదరు టీచర్లకు వర్తించవని అర్థమవుతుంది.

### వర్తించని రూల్స్‌తో సస్పెన్షన్లు

సస్పెన్షన్ ఆర్డర్లు అందుకున్న వారిలో నలుగురు స్కూల్ అసిస్టెంట్లు, ముగ్గురు ప్రధానోపాధ్యాయులు ఉన్నారు. స్కూల్ అసిస్టెంట్లకు స్వయంగా డీఈవో తిరుమల చైతన్య సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగా, హోదాను బట్టి ప్రధానోపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ పేరుతో ఇప్పించారు. పరీక్ష కేంద్రాల్లో ఇన్విజిలేటర్లుగా వ్యవహరించిన స్కూల్ అసిస్టెంట్లు ఏ.శ్రీరాములునాయుడు, బి.రామ్మోహనరావు (కేశరాయునిపాలెం జెడ్పీహెచ్ఎస్), ఎస్.శ్రీనివాసరావు (బడివానిపేట జెడ్పీహెచ్ఎస్), పైడి ఫల్గుణరావు (మురపాక, జెడ్పీహెచ్ఎస్)లకు ఏపీసీఎస్(సీసీఏ)–1991 చట్టంలోని రూల్8(2)(ఎ) కింద వారందరినీ విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే ఆర్జేడీ పేరుతో ప్రధానోపాధ్యాయులకు ఇచ్చిన సస్పెన్షన్ల ఆర్డర్లలో ఏపీసీఎస్(సీసీఏ)–1991 చట్టంలోని రూల్ 8లోని 1, 2 సబ్ రూల్స్ కింద సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### సర్వీస్ రూల్స్ ఏం చెప్తున్నాయ్..?

రూల్ 8(1)(2) ప్రకారం టీచర్లను గానీ, ప్రధానోపాధ్యాయులపై గానీ సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలంటే అదే రూల్ 8(2)లోని సబ్ రూల్స్ ప్రకారం చూస్తే ఏదైనా క్రిమినల్ ఆరోపణలతో అరెస్టు అయ్యి కనీసం 48 గంటలపాటు రిమాండ్‌లో ఉన్నా లేదా శిక్ష పడిన వారిపైనే సస్పెన్షన్ లేదా సర్వీస్ నుంచి తొలగించడం వంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవచ్చని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో చూపించిన సర్వీస్ రూల్స్ స్పష్టం చేస్తున్నాయి. కానీ సస్పెండైన టీచర్లెవరూ 48 గంటల పాటు జ్యుడీషియల్ రిమాండ్‌లో లేరన్న విషయం అందరికీ తెలుసు. తన సొంత ప్రచారం కోసం విపరీత చర్యలకు పాల్పడుతున్న డీఈవో ముందూవెనకగా చూడకుండా వర్తించని ఉత్తర్వులు జారీ చేస్తే.. రూల్ పొజిషన్ చూడకుండా ఆర్జేడీ ఎలా ఉత్తర్వులు ఇచ్చారని ఉపాధ్యాయ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. తమ సస్పెన్షన్ ఉత్తర్వులను న్యాయస్థానంలో సవాల్ చేయడానికి బాధిత టీచర్లు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

1964 ఏపీసీఎస్ కాండక్ట్ రూల్స్ పాటించకపోతే సీసీఏ రూల్స్ వర్తిస్తాయి. అంటే.. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా నడవకపోతే ఐపీసీ కింద కేసు నమోదు చేసినట్టన్నమాట. అసలు కాండక్ట్ రూల్స్ పాటించారో, లేదో నిర్ధారించకుండానే సీసీఏను వాడటం డీఈవో చేసిన మొదటి తప్పు. ఫలానా సెంటరులో మీరు మాల్‌ప్రాక్టీస్‌కు ప్రోత్సహించారనో, లేదా అంటే చూసిరాతలకు అనుమతించారనో ముందుగా సంబంధిత ఇన్విజిలేటర్లకు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లకు, చీఫ్ సూపరింటెండెంట్లకు ఏపీసీఎస్ కాండక్ట్ రూల్ ప్రకారం నోటీసులివ్వాలి. ఆ తర్వాతే సీసీఏ నిబంధనలు ఉల్లంఘించారంటూ 1991 సీసీఏ నిబంధనల ప్రకారం సస్పెండ్ చేయొచ్చు. డీఈవో వెళ్లినప్పుడు కుప్పిలి జిల్లాపరిషత్ పాఠశాలలో ఇన్విజిలేషన్ విధుల్లో లేని ఉపాధ్యాయుడు అక్కడ ఆన్సర్ సీట్లు కలిగివున్నారని చర్యలు తీసుకున్నారు. వాస్తవానికి రూల్ 22లో 9 క్లాస్ ప్రకారం పెనాల్టీ సెక్షన్‌లో ఉన్న నిబంధనలను డీఈవో అనుసరించాలి. సంబంధిత పరీక్షా కేంద్రంలో బయటి వ్యక్తి ఉన్నారని, అక్కడ పంచనామా నిర్వహించి, ఆ తర్వాత దాన్ని రికార్డ్ చేసి సస్పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ ఇప్పుడు 14 మంది ఉపాధ్యాయ సిబ్బందికి ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్‌లో పేర్కొన్న క్లాజ్ ఏమాత్రం వర్తించదు. క్రిమినల్ చర్యలకు పాల్పడి 48 గంటలు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నా, లేదూ ఏసీబీ ట్రాప్ అయితే మాత్రమే ఈ క్లాజ్‌ను వర్తింపజేయాలి. మిగిలిన దేనికైనా ఏపీసీఎస్ 1964 మేరకు నోటీసులివ్వాలి. అయితే ఇవన్నీ జరిగితే పబ్లిసిటీ పీక్స్‌కు రాదని భావించిన తిరుమల చైతన్య రేసుగుర్రం సినిమాలో కిల్‌బిల్ పాండే మాదిరిగా వరుసగా సస్పెన్షన్ చేసుకుంటూ వెళ్లిపోయారు. ఇప్పుడు దీన్ని హైకోర్టుకు ఎవరైనా స్వాష్‌కు వెళితే కచ్చితంగా డీఈవో హైకోర్టు మెట్లు ఎక్కాల్సివుంటుంది.

ఇదిలా ఉండగా, తిరుమల చైతన్య వ్యవహారం మీద ఉపాధ్యాయుల్లో ఆగ్రహం రోజురోజుకు ఎక్కువవుతోంది. తాజాగా డీఈవో డిబార్ చేసిన ఒక విద్యార్థితో ఉపాధ్యాయ సంఘ నేతలు సోమవారం సాయంత్రం స్థానిక ఎన్జీవో హోంలో మాట్లాడించారు. ఎవరి వద్దనైనా స్లిప్పులుంటే ముందే ఇచ్చేయాలని, లేదంటే డిబార్ చేస్తామని చెప్పడంతో తనకు ముందు కనిపించిన ఒక కాగితాన్ని సంబంధిత అధికారికి ఇచ్చానని, ఆ స్లిప్పును తానే తెచ్చానంటూ తనను డిబార్ చేశారని ఆ విద్యార్థి వీడియో స్టేట్‌మెంట్ ఇచ్చాడు. తెలిసో, తెలీకో కుప్పిలి జెడ్పీ హైస్కూల్‌లో స్లిప్పులు తయారుచేసే కర్మాగారం ఉందంటూ డీఈవో ఫ్లోలో ఒక మాటన్నారు. కుప్పిలి జెడ్పీ హైస్కూల్‌లో కంప్యూటర్లు గాని, ప్రింటర్లు గాని, ప్రింటెడ్ ప్రశ్నాపత్రాలు గాని, చివరకు పదోతరగతి గైడ్లు, జిరాక్స్ జవాబు పత్రాలు గాని, స్టడీ మెటీరియల్ గాని అక్కడ దొరకనప్పుడు స్లిప్పులు తయారుచేసే కర్మాగారం ఎందుకైందని ఉపాధ్యాయ సంఘ నేతలు ప్రశ్నిస్తున్నారు. కీర్తికండూతి కోసం మీడియా ముందు ఎన్నో మాట్లాడిన డీఈవో ఇప్పుడు ఆధారాల సేకరణ కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ట్రిపుల్ ఐటీలో సీట్ల కోసం రూ.30వేలు నుంచి రూ.40వేలు వసూలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అందుకు సంబంధించిన ఆధారాలు సమర్పించాల్సివచ్చింది. అందుకే బుడగట్లపాలెం, కొయ్యాం ప్రధానోపాధ్యాయులను తన కార్యాలయానికి పిలిచి ఒక్కో పాఠశాల నుంచి రూ.10వేలు చొప్పున కుప్పిలి స్కూల్ గుమస్తాకు ఇచ్చినట్లుగా స్టేట్‌మెంట్ ఇమ్మని బలవంతం చేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అందుకే సస్పెన్షన్ రద్దు చేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి. మంగళవారం సాయంత్రం నిరసన ర్యాలీ, బుధవారం సాయంత్రం డీఈవో కార్యాలయం వద్ద ధర్నా, 27 సాయంత్రం కలెక్టరేట్ వద్ద ధర్నా, 29 సాయంత్రం డీఈవో కార్యాలయం ముట్టడి, ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియను బహిష్కరిస్తామని ఉపాధ్యాయ సంఘాలు ప్రకటించాయి. ఉపాధ్యాయుల సస్పెన్షన్లు రద్దు చేయడంతో పాటు డిబారైన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఇంతవరకు తిరుమల చైతన్య పాల్పడిన అక్రమాలపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

## లబ్ధ ప్రతిష్ఠులకు ఉగాది పురస్కారాలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పట్టణంలోని అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీ మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ(ఎం.సి.ఎ) కేంపస్‌లో ఈనెల 30న విశ్వావసు ఉగాది సందర్భంగా వివిధ రంగాల్లో లబ్ధప్రతిష్ఠులైన వారికి రాష్ట్రస్థాయి పురస్కారాలను ప్రధానం చేస్తారు. ఈమేరకు ప్రతినిధులు భాగ్యలక్ష్మి నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాలరంజని సంస్థ ఆధ్వర్యంలో వివిధ నైపుణ్యాలలో ప్రతిభ సాధించిన బాలలకు పురస్కారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. అవార్డు గ్రహీతల వివరాలను వెల్లడించారు. వాండ్రంగి కొండలరావు,(సాహిత్యరత్న) (గ్రామ నామాల పరిశోధన), రట్టి భగవాన్ దాస్,(సాహిత్యరత్న) జానపదం, సోంపేట, బద్రి కుర్మారావు (సేవారత్న) జానపదం, విజయనగరం, కంటు మురళిగోవింద్, (నాట్యరత్న), విశాఖపట్నం, ఎర్రపాటి అప్పారావు, (నటరత్న) విశాఖపట్నం, నేరెళ్ల సత్యనారాయణ (గానరత్న), ఆచింటూ లక్ష్మణరావు (వాయిద్య రత్న), వడగ సుబ్రమణ్యం (హరికదా రత్న), ఇంజరాపు మోహన్ (వైద్యరత్న), యాపార శ్రీనివాస్ (యువసేవ రత్న), ఎలినాటి ధరణి (బాలరత్న–కోలాటం), బి.సన్నిహిత్ (బాలరత్న–చిత్రలేఖనం), ఎం. లిప్పి శ్రీవల్లి జయదేవ్ కుమార్ (కూచిపూడి, సంగీతం), శ్రీకాకుళం చిట్టి (బాల రత్న–ఇనస్టాగ్రామ్), బిన్నాడ దీక్షిత్ (శ్లోక పఠనం)లకు పురస్కారాలను అందజేస్తామని తెలిపారు.

## రహదారులు, డ్రైనేజీల పరిశీలన

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం ప్రాంతంలో చెరువులు, సాగునీటి కాలువలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ, సాగునీటి కాలువలు పనులు సకాలంలో జరిపే విధంగా చర్యలు తీసుకుంటామని, చెరువు పనులు జరిగితే సాగునీటి కోసం కొంత ఉపకరిస్తాయన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరిగే విధంగా అభివృద్ధి కార్యక్రమాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో ఉద్యోగి మృతి

- మోటార్ ఆపుతుండగా చోటు చేసుకున్న ఘటన
- కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న బంధువులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్ రోడ్‌లో ఉన్న గ్రామీణ నీట్ సరఫరా, పారిశుధ్య విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ వారి కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం ఆనందరావు (47) విద్యుత్ షాక్‌కు గురై మంగళవారం ఉదయం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే నగరంలోని దేసేల్లవీధికి చెందిన ఆనందరావు గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ వారి కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే ఉదయం 10 గంటలకు కార్యాలయానికి చేరుకుని నీటిట్యాంకును నింపేందుకు మోటారు ఆన్ చేశారు. ట్యాంక్ నిండిపోవడంతో మోటర్ ఆపేందుకు వెళ్ళిన ఆనందరావు విద్యుత్ షాక్‌కు గురైనట్టు తెలుస్తోంది. మోటర్ ఆపేందుకు వెళ్లిన ఆనందరావు ఎంతసేపటికి రాకపోవడంతో తోటి అటెండర్ శార్వాని వెళ్లి చూడగా ఆనందరావు అచేతనంగా పడి ఉండడాన్ని గమనించింది. వెంటనే ఆమె కార్యాలయ సిబ్బందికి తెలుపగా వారు 108 వాహనానికి సమాచారం అందజేశారు. ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ ఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. మృతునికి భార్య దుర్గ, కొడుకు కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గత పదేళ్లుగా ఇదే కార్యాలయంలో ఆనందరావు విధులు నిర్వహిస్తుండడంతో తోటి సిబ్బంది ఆయన మృతి వార్త తెలుసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు.






మండలంలోని వంజగి–బావాజీపేట, దూసికి వెళ్లే రోడ్డు బురదమయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు కూతవేటు దూరంలో ఉన్న ఈ గ్రామాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తారురోడ్డును మంజూరు చేయాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

– సత్యంన్యూస్, ఆమదాలవలస

## ఒకేచోట సందడి చేసిన డాక్టర్లు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

వారంతా ఒకప్పటి పూర్వ విద్యార్థులు నేడు ఆరోగ్య ప్రదాతలుగా ప్రజలకు సేవలు అందజేస్తున్నారు. 1990లో ఆంధ్ర మెడికల్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులంతా మళ్లీ మూడున్నర దశాబ్దాల తర్వాత అదే మెడికల్ కళాశాలకు చేరుకొని గత స్మృతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. శ్రీకాకుళం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, డాక్టర్ హర్షవల్లి నేతృత్వంలో మా ఊరికి రండి పేరిట పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రోజంతా ఆనందోత్సవాల నడుమ గడిపిన వైద్యులంతా ప్రజలకు మరింత వైద్య సేవలు అందజేసేందుకు వినూత్న ఆలోచనలు చేశారు. వైద్యరంగంలో ప్రజా ఆరోగ్య సమస్యలను రూపుమాపేందుకు ప్రతిని పూనారు. ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారానికి శాశ్వత చిరునామాగా వైద్యులే నిలవాలని సంకల్పిస్తూ పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మెడికల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## పదవిలో ఉన్నారని పరాచకాలాడొద్దు!

- పాలవలస విక్రాంత్‌పై అక్కుమహంతి ధ్వంజం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



శిష్టకరణాలపై మండలపరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వ్యంగ్యంగా చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షుడు అక్కుమహంతి రాజా ఖండిరచారు. పదవిలో ఉన్నారుకదా అని పరాచకాలాడొద్దని, మైనార్టీలంటూ శిష్టకరణాలను తక్కువగా చూస్తే సహించేది లేదంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. బలం, బలగం, దర్పం లేని సామాజికవర్గమని, అందుకే అందరికీ అలుసయ్యారని పాలవలస విక్రాంత్ మాట్లాడటం చూస్తుంటే ఆయనకు శిష్టకరణాల మీద, అందులోనూ పాలకొండ ప్రాంతంలో కర్ణాల మీద పూర్తిగా అవగాహన లేనట్టు అర్థమవుతుందన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం మినహా రాజకీయ అవగాహన విక్రాంత్‌కు ఏముందని అక్కుమహంతి రాజా ప్రశ్నించారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ ఆయనకు ఎవరూ కనపడలేదని, ఇప్పుడు తన ఉనికి కోసం అధికారులను, శిష్టకరణాలను తప్పుపడుతున్నారన్నారు. కులాల మీద పడి బతకడం మానేసి జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా కావాలని పోరాటం చేస్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## పిల్లల కోసం ఆలోచించటం అభినందనీయం

(సత్యంన్యూస్, నరసన్నపేట)

పిల్లలు పార్కుల్లో ఇతరులతో కలిసి ఆడటం వల్ల వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం, చిన్న కోవిరిపేట గ్రామంలో ఎస్ అండ్ పి గ్లోబల్ కంపెనీ సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఫిట్‌నెస్ పార్కును ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్ ఎండ్ పి సంస్థ ప్రతినిధులు సహకారం మరువరానిదన్నారు. పిల్లలు పార్కుల్లో ఆడటంతో ఉల్లాసంతో చదువుకు ఆటంకం కలగదన్నారు. ఆ ప్రాంతం సహజ పర్యావరణాన్ని కాపాడటం, జీవ వైవిధ్య పరిరక్షణను పెంపొందించడమేనన్నారు. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లలో గేమ్స్ ఆడుతూ చూడడం కంటే పార్కుల్లో ఆడుకోవడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించి అభివృద్ధి చేసుకోవడానికి గొప్ప అవకాశం ఉంటుందన్నారు. సమాజంలోని ఇతర పిల్లలతో కలుసుకుని స్నేహం చేయడం ద్వారా వారు సహచరులలో ఉన్నతస్థానం సంపాదిస్తారని, దానివల్ల వారికి సమాజంలో కలిసిపోవాలనే భావం కలుగుతుందన్నారు. పిల్లల కోసం పార్కులు కలిగి ఉండటం వల్ల, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ అభివృద్ధిని ప్రోత్సహిస్తాయని, శారీరక చురుకుదనాన్ని పెంచుతాయన్నారు. సృజనాత్మకత,



ఊహాశక్తిని, తెలివితేటల అభివృద్ధిని, నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సమాజంతో ముడిపడిన అనుబంధాలు పెంపొందుతాయని, కంపెనీ వాలంటీర్లు ఈ అంశాల ప్రాముఖ్యతను గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులకు వివరించగా, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి శారీరక కార్యకలాపాలకు సంబంధించిన ఆటస్థలాల్లో (పార్కులలో) పంపించడానికి తోడ్పడతారన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వరప్రసాదరావు పొట్నూరు, శ్రీధర్ కోతూరి, అశోక్‌కుమార్ మద్ది, లక్ష్మీకుమారి, ప్రాకెర్ల, వెంకట సురేష్‌బాబు, చింతక్రిందీ, త్రినాధరావు మాస్టర్, డాక్టర్ బ్రహ్మం, రఘు, నాగరాజు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు


డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పని చేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం కావలెను.
CONTACT:
9440001447, 8341163666

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ॥ వాళ్ళ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
Near Surya Mahal Theatre
Women's College Road,
Srikakulam - 532 001




Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.